# ప్రజల మాట ప్రగతి బాట



## క్రాంతికిరణ్ గెలుపొందాలని పాదయాత్ర

రాయికోడ్, నవంబర్ 13 : అందోల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే క్రాంతికిరణ్ రెండోసారి భారీ మెజార్టీతో గెలుపొందాలని మండల బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు నరేశ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. సోమవారం మండలంలోని ఔరంగనగర్ నుంచి రాయికోడ్‌లో ఉన్న వీరభద్రేశ్వస్వామి ఆలయం వరకు సుమారు వంద మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలలో పాదయాత్ర చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ సీఎం కేసీఆర్ సీఎం కావాలి, రెంరోసారి క్రాంతికిరణ్ మెజార్టీతో గెలుపొందాలని కోరామని తెలిపారు. సమావేశంలో సర్పంచ్‌లు నాగార్జున, ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ శంకర్ ఉన్నారు.


ఔరంగనగర్ నుంచి రాయికోడ్‌లో ఉన్న వీరభద్రశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టిన బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు నరేశ్

## రెండు నామినేషన్లు తిరస్కరణ

నారాయణఖేడ్, నవంబర్ 13: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నారాయణఖేడ్ అసెంబ్లీ స్థానానికి 22 మంది అభ్యర్థులు 35సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం చేపట్టిన నామినేషన్ల పరిశీలనలో రెండు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వెంకటేశ్ తెలిపారు. బీఆర్‌ఎస్ తరపున మహారెడ్డిశ్రేయారెడ్డి, కాంగ్రెస్ తరపున సురేశ్ శెట్కార్ నామినేషన్లు దాఖలు చేయగా సంబంధిత పార్టీల బీఫాంలు సమర్పించని కారణంగా వారి నామినేషన్లను తిరస్కరించినట్లు వివరించారు.

**ఒక నామినేషన్ తిరస్కరణ**

అందోల్, నవంబర్ 13 : ఈ నెల 30న జరుగనున్న శాసనసభ ఎన్నికలకు 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ చేపట్టిన అధికారులు సోమవారం వాటి పరిశీలన చేపట్టారు. ఎన్నికల్లో పోటీకోసం బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీలతో పాటు పలువురు స్వతంత్రులు 38సెట్ల నామినేషన్లు వేసినట్లు రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు. సోమవారం నామినేషన్ల పరిశీలనలో వివరాలు సరిగాలేని ఒకసెట్ నామినేషన్ తిరస్కరించగా 37మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని చెప్పారు. మొత్తం 22మంది అభ్యర్థులు 38 నామినేషన్లు వేశారన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

కంగ్టి, నవంబర్ 13: పేకాట స్థావరంపై దాడి చేసి, ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు కంగ్టి ఎస్సై విశ్వజన్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కంగ్టి గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద ఓ రేకులషెడ్డులో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందిందని వెంటనే పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. పేకాట ఆడుతున్న క్రమంలో వారి నుంచి రూ.10322, 3సెల్‌ఫోన్లు లభించాయన్నారు. పేకాట ఆడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**పేకాటపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**

గత కొన్ని నెలలుగా కంగ్టి ప్రాంతంలో విచ్చలవిడిగా పేకాట కొనసాగుతున్నట్లు ఆయా గ్రామాలకు చెందిన మహిళలు పేర్కొన్నారు. ప్రతి రోజూ కంగ్టి, గాజుల్‌పాడ్, నాగూర్(బీ), జమ్గి(బీ) తదితర గ్రామాల్లో యథేచ్ఛగా పేకాట కొనసాగుతుందని, అయినప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కంగ్టి ప్రాంతంలో కొనసాగుతున్న పేకాట కొనసాగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలి

హత్నూర, నవంబర్ 13: ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రతివాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం హత్నూర మండలం మల్కాపూర్, దౌల్తాబాద్ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను పరిశీలించి ఎస్‌ఎస్‌టి, ఎఫ్‌ఎస్‌టి టీంలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు 24గంటలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం సీ విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నంబర్ ప్రవేశపెట్టిందని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురిచేసినా సీ విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు దారుడి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక నిఘా టీంలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.


వట్‌పల్లి : కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్


కల్హేర్ : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న మార్డి కాంగ్రెస్ నాయకులు

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలే

- రోజు రోజుకూ ఖాళీ అవుతున్న కాంగ్రెస్
- అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్
- నారాయణఖేడ్ అప్పుడెట్లుండే.. ఇప్పుడెట్లయింది
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

వట్‌పల్లి, నవంబర్ 13: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఏరికోరి కష్టాలు కొనితెచ్చుకున్నట్టే అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీఎం కేసీఆర్‌కు మద్ధతుగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నరని అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్ అన్నా రు. మండలంలోని పోతులబోగుడ ఎమ్మెల్యే నివాసంలో అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ గ్రామ కాంగ్రెస్ యువకులు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలో అహ్వానించారు.

**కారు గుర్తుకు ఓటేసి భూపాల్‌రెడ్డిని గెలిపిద్దాం**

మనూరు, నవంబర్ 13 : కారుగుర్తుకు ఓటేసి మన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని మరోమారు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మనూరు మండలాధ్యక్షుడు విఠల్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ఉసిరికపల్లి, ధన్వార్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

**ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్**

కంగ్టి, నవంబర్ 13 : ముచ్చటగా మూడోసారి సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టనున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జమ్గి(కె), జమ్గి(బీ), సాధుతండా, జీర్గితండా, మెట్టుతండాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేస్తున్న సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకోనున్నారని వెల్లడించారు.


నాగల్‌గిద్ద : బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

**బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లోకి...**

కంగ్టి మండలం జమ్గి(కె) గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీజేపీ నాయకులు సంజీవ్‌పాటిల్, బాలుపాటిల్, మనోహర్‌పాటిల్, గోవింద్‌రావుకు ఎమ్మెల్యే గులాబీ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

నాగల్‌గిద్ద, నవంబర్ 13: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే అన్నారు. శనివారం మండలంలోని కారాముంగి తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మె ల్యే సమక్షంలో భారీగా చేరారు. ఎమ్మెల్యేవారికి గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఎమ్మెల్యే క్రాంతికిరణ్ గెలుపు ఖాయం**

రాయికోడ్, నవంబర్ 13 : కాంగ్రెస్, బీజేపీల ఎత్తులను చిత్తు చేసి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ మెజార్టీతో గెలువడం ఖాయమని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బస్వరాజుపాటిల్ అన్నారు. ఆదివారం హస్నాబాద్, కోడురు, ఔరంగనగర్, ఎన్కపల్లి, సింగితం గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు నిర్వహించిన ప్రచారానికి అపూర్వ స్పందన లభిస్తున్నదన్నారు.

**కండ్ల ముందు కనిపిస్తుంది**

కల్హేర్, నవంబర్ 13 : కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాట్లాడుతున్న మాటలకు ఆగమై వారికి ఓట్లేస్తే గోస తప్పదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, బుడాల పెద్ద సాయిలు, చిన్న సాయిలు, అంబయ్య, ఆగమయ్య, పండరి, రమేశ్, నారాయణ, బంగ్లింటి సాయిలుతో కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా ఇంటింటికీ చేరుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్, మార్డి పీఏసీఎస్ మాజీ చైర్మన్ జలందర్, నాయకులు జనార్దన్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ ఉన్నారు.


కంగ్టి : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు


మనూరు : ఉసిరికపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


రాయికోడ్ : సింగితంలో కాంగ్రెస్ నాయకుడు పట్నం ఖాజామియను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బస్వరాజుపాటిల్

## కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు

నారాయణఖేడ్/హత్నూర, నవంబర్ 13 : హత్నూర మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్, బీజే పీ నాయకులు, కార్యకర్తలు నర్సాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మండలంలోని లింగాపూర్, సిరిపుర, దేవులపల్లి గ్రామాలనుంచి ఆయా పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారికి ఆమె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన పలువురు యువకులు సోమవారం కాంగ్రెస్‌ని వీడి ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో అంజాగౌడ్, సంగమేశ్వర్, అరవింద్, భజరంగ్, రాజు, సిద్ధు, రాజేశ్, ఆనంద్, సంతోశ్, సల్మాన్, ఏసప్ప, సాయిలు, మిట్టు, రాజు, శ్రీకాంత్, మహేందర్, పవణ్, రుబేన్, చిన్నా, టోఫెల్, జీవన్, హనుమంతు, సాబేర్, కిరణ్‌కు ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఆయా పార్టీల కార్యకర్తలు

## ఓటమి భయంతో తప్పుడు ఆరోపణలు

అందోల్, నవంబర్ 13: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరై జనసందోహాన్ని చూసి కాంగ్రెస్ నాయకులకు ఓటమి భయం పట్టుకున్నదని అందుకే బీఆర్‌ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ నామినేషన్ అఫిడావిట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ ఎంపీపీ రామాగౌడ్, సీనియర్ నాయకులు వీరభద్రరావు కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. సోమవారం వారు జోగిపేటలో మాట్లాడుతూ అఫిడావిట్‌లో అన్ని విషయాలు సరిగ్గానే ఉన్నప్పటికీ కావాలనే తప్పుడూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వివరాలు సరిగ్గా లేకపోతే అధికారులు పరిశీలన సమయంలో తిరస్కరిస్తారని ఇవ్వన్ని తెలియకుండా నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు వలస వాదుల డబ్బులకు అమ్ముడు పోయి.. వాస్తవాలు మరిచి అవస్తావాలు ప్రచారం చేస్తే అందోల్ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో పుల్కల్ అధ్యక్షుడు విజయ్ కుమార్, నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, మొగులయ్య, అర్షత్ పాల్గొన్నారు.